**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.03.06.2018.**

# ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సమ్మర్ కిట్ బ్యాగ్స్ పంపిణీ

నిత్యం ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా క్రమబద్ధీకరణ చేస్తూ వాహనాల రాకపోకలను సుగమం చేసేందుకు కాలంతో నిమిత్తం లేకుండా నిత్యం రోడ్లపై విధులు నిర్వహిస్తూ కృషి చేస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి వేసవి తాకిడి నుండి అలాగే కాలుష్యం నుండి రక్షణ కల్పించేందుకు విజయవడ నగర పోలీస్ కమీషనర్ గారు ది.03.06.2018 ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్ బ్యాగ్‌లను అందజేయడం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో 252 మంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి మరియు 66 మంది ఏపిఎస్‌పి, హోంగార్డులకు మొత్తం 318 మందికి వాటర్ బాటిల్, కళ్ళజోడు, మౌత్ మాస్క్, ఓఆర్ఎస్, గ్లూకోజ్, మరియు టవల్‌తో కూడిన కూడిన సమ్మర్ కిట్ బ్యాగ్‌లను నగర పోలీస్ కమీషనర్ గారు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ... వివిధ ప్రభుత్వ శాఖలతో పోల్చితే పోలీస్ ఉద్యోగం కష్టతరంగా, బాధ్యతతో కూడుకున్నదని, ఇందులో చాలా సవాళ్ళు ఉంటాయన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ మరియు న్యాయ పరిష్కారంలో పోలీస్ శాఖది కీలకమైన పాత్రగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేసేందుకు ఎండలో రోడ్లపై విధులు నిర్వహించడం చాలా కష్టమన్నారు. ఈ మధ్య కాలంలో శాంతి భద్రతల పరిరక్షణ మరియు ట్రాఫిక్‌కు సంబంధించి ప్రజల సౌకర్యం కోసం పోలీసులు కృషి చేస్తున్నారని ప్రజల్లో ఆలోచన మొదలైందన్నారు. ఉదాహరణకు కొద్ది రోజుల క్రితం జరిగిన మహానాడు మరియు నవ నిర్మాణ దీక్ష సందర్భంగా రోడ్లపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో పోలీసులు చాలా సమర్థవంతంగా కృషి చేశారని ప్రభుత్వం నుండి అలాగే ప్రజల నుండి మన్ననలు వచ్చాయన్నారు.

గత మూడు సంవత్సరాలుగా ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్ బ్యాగ్‌లను ఇవ్వడం జరుగుతుందని, అధిక ఉష్ణోగ్రతల మధ్య ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి సమ్మర్ కిట్‌లు చాలా వరకు ఉపయుక్తంగా ఉంటాయని తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం అందరికీ రాదని తెలియజేస్తూ, సక్రమంగా డ్యూటీ చేయమంటే ప్రజలకు సేవచేయడమే అని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజా సేవలో ఒక సంతృప్తి ఉంటుందని ఆయన తెలియజేస్తూ భవిష్యత్తులో విజయవాడ పోలీసులు చిరునవ్వుతో ప్రజలకు మరింతగా మెరుగైన సేవలు అందిస్తారనే నమ్మకం ఉందని ఆయన ఆకాంక్షించారు.

-- xx --